EENADU 30 AUG 2010



జగ్గీ వాసుదేవ్‌ను సత్కరిస్తున్న ముఖ్యమంత్రి కె.రోశయ్య, పక్కన పీవీ రాజేశ్వరరావు, స్పీకర్ కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు

# నటి జమున జన్మదిన వేడుకలు నేడు

నారాయణగూడ, ఆగస్టు 29 (న్యూస్‌టుడే): అలనాటి అందాల కథానాయిక జమునరమణారావు 75వ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతి వేదికపై ఘనంగా నిర్వహించనున్నట్లు కిన్నెర సంస్థల కార్యదర్శి మద్దాళి రఘురామ్ వెల్లడించారు. ఇదే వేదికపై అమెరికాకు చెందిన వంశీ జూలూరి రచించిన ది మైథలాజిస్ట్ గ్రంథావిష్కరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి డా. కొణిజేటి రోశయ్య ముఖ్యఅతిథిగా, సాంస్కృతిక శాఖ మంత్రి డా. జె. గీతారెడ్డి సభా ప్రారంభకులుగా హాజరవుతారని తెలిపారు. డా. టి. సుబ్బరామిరెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరిస్తారని చెప్పారు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డా. అక్కినేని నాగేశ్వరరావు, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి, ఆర్వీ రమణమూర్తి అభినందనలు తెలియజేస్తారని రఘురామ్ వివరించారు. ఈ సందర్భంగా జమున నటించిన చిత్రాలలోని ఆపాత మధురాలను ప్రముఖ గాయకులు ఆలపిస్తారని తెలిపారు.